
తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# ది రేప్

సూర్యప్రసాదరావు



శాలిని అసహనంగా మంచంపై కదిలింది. అర్ధరాత్రి దాటి గంటైనా నిద్ర పట్టడం లేదు. మెత్తని పట్టు పరుపు,'స్వీట్ డ్రీమ్స్' చెప్పే తలగడలు. సకల సౌకర్యాలున్నా . భౌతికంగా తపన . . మానసికంగా వెలితి! వాటిని పసిగట్టేనేమో . . కిటికీ అద్దాల లోంచి పక పక నవ్వుతోన్న నిండు పున్నమి చందమామ!

అంతకు ముందే చదివిన ఇంగ్లీషు నవలలోని సంఘటన మనసును మత్తెక్కిస్తోంది . . శరీరం వేడెక్కి పోతోంది. మగతగా. . మాగన్నుగా . . కన్ను మూసిన క్షణం . .

ఎవరో తనను ఆక్రమించుకుంటున్న అనుభూతి . . తన శరీరాన్ని పరుపుకు పూర్తిగా అదిమి పట్టి . . తన పెదవులతో అతను పెదవులు సంధించాడు. మకరందం కంటే తీయగా ఉందనిపిస్తోంది అతని ఎంగిలి. అతని ఛాతీ ఒరిపిడికి తన ఛాతీ తీయ తీయగా స్పందిస్తోంది.

అతని చేతి వేళ్ళు తన శరీరంపై ఎక్కడెక్కడో మీటు తున్నాయి. నరాల వీణల తీగలు బిగించబడ్డాయి. అతని వేళ్ళు వాటిని సుతారంగా . . సరిగమలు పలికిస్తూ మధుర రసాస్వాదనకు నాందీ ప్రస్తావన పలికిస్తూ . . .

తమకంగా అతని చుట్టూ చేతులు బిగించి తనువుతో తనువును

అల్లుకు పోయిన శాలినికి చాలాసేపటి దాకా తెలియదు . తను అల్లుకు పోయింది తలగడ నని!

ఒక్కసారి దిగ్గున లేచి కూర్చుంది. వేడి తగ్గని ఒళ్ళు. . విపరీతమైన దాహం . . స్థానభ్రంశం చెందిన నైటీవైపు చూసుకుంది. ఉవ్వెత్తున పందెపు గుర్రంలా పరుగు తీయబో తున్న పరువం . . పాములా బుసకొట్టే తన శ్వాస తనకే వింతగా వినిపిస్తోంది. గుండెల మీద ఊడిపోయిన హుక్స్ పెట్టుకోకుండానే శాలిని మంచినీళ్ళ కూజావైపు నడిచింది. గడ గడా రెండుగ్లాసుల మంచినీళ్ళు గొంతులోంచి జారం గానే లోపల కొద్దిగా చల్లబడ్డట్టయింది. కానీ శరీరపు సెగ తగ్గినట్లు లేదు.

మెల్లగా ఓ మూలనున్న టేబుల్ ముందు కుర్చీలో చతికిల బడిపోయింది. టేబుల్ లైట్ స్విచ్ ఆన్ చేసిందో . . లేదో . . పాలవెలుగు టేబుల్ పై పరచి నట్లయింది. ఆ వెలుగులో . . ఆమెను మత్తెక్కించిన అనేక పుస్త కాలపై అతనూ . . ఆమె . . అనేక భంగిమలలో . . ఆనందాన్ని అనుభవిస్తూ , . మెల్లగా ఓ పుస్తకాన్ని వేళ్ళ మధ్య యిరికించుకుంది సన్ని వేశంలో లీనమైపోతూ . .

శాలిని లక్షాధికారి రాఘవరావుగారి ఏకైక సంతానం. అందుకే గారాబం, చిలిపితనం ఆవిడ స్వంతం. లక్షలు పోసి కొనుక్కుంది కాంట్రాక్ట్ లలో ఆరితేరిన ఆనందరావుని.

మొదటిరాత్రి ఆనందరావుకు శాలిని సౌంద ర్యంలో అనేక మంది కనిపించారు. వనజ, జలజ, వసంత, మంజుల..!'అందమె ఆనందం' **ఆవేశత్వం** ఆనందరావుది. ఆ అందాన్ని ఆనం దించి జీవిత మకరందాన్ని జుర్రు కోవాలనే వాళ్ళకు చివరకు గురువై పోయాడు.

ఆనందరావు ముద్దులో శాలినికి సుధాకర్ వేడి కనిపించ లేదు. దయాకర్ వాడి అని పించనూ లేదు. సుధీర్ తపన పలకరించ లేదు. నీలిరంగు బెడ్‌లైట్ వెలుగులో ఒకరి ముఖ కవళికలు మరొకరికి అవగతం కావడం లేదు.

తమకాన్ని తృప్తి పరచుకోడానికి యిద్దరికీ మొదటి రాత్రి చాలక పోయినా... ఒకరి మన స్తత్వాన్ని మరొకరు తేలికగా పసిగట్ట గలిగేరు మిగిలిన రెండురాత్రులలో. అందుకే ఎంతో సంతృప్తి ప్రకటించే వారు, సుఖ దాంపత్య జీవనానికి వారిరువురే ప్రతీకలైనట్లు, వారిద్దరు ఒకరికొకరు 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అన్నట్లు!

# జన్మదినవార కర్మలు

మృత్యు పుష్పమంటే
వికసించిన జన్మ సుమం

గోరుముద్ద అన్నా
పిండ ప్రదాన మన్నమాటే

చలికి వాడిలిన ఎడదలో
రేకులా విరుస్తుంది విప్పు సెగ
మాతృత్వం

'మో'

శాలిని కంటే బాగా డబ్బున్న వాడవటం చేత ఆనందరావు భౌతికంగా ఏ లోటూ చేయలేదు. ఖరీదైన బంగళా... పై అంతస్తులో తన అభిరుచులకనుగుణంగా తీర్చిదిద్దుకొన్న బెడ్‌రూమ్. ఇంటికి కాపలాగా గూర్ఖా...శాలినికి కాపలాగా...ఆవవాలు తీయడంలో ఆరితేరిన ఆల్సేషియన్. శాలిని కదిల్తే నౌకర్లు... మెదిల్తే పనివాళ్ళు... పాపం శాలిని...బంగారు పంజరం లో చిలకై పోయింది.

ఆనందరావు ఊరిలో లేనప్పుడు తరచుగా జ్ఞాపకం వచ్చేవారు, సుధాకర్...దయాకర్... సుధీర్.ఒక్కోరాత్రి ఒకరితో గడిపినట్లు అను భూతి పొందేది. ఒక్కోరోజు ఒకరి తరువాత మరొకరితో మత్తెక్కించే మైమరుపు పొందేది. ఆమె చదివే నవలలోని మగపాత్రలు క్రమేపీ పొందికగా ఉన్న పట్టు పరువు పైన ఆమె మనసును మెల్లగా ఆక్రమించుకుంటున్నాయి.

నెలకు పట్టుమని పది రోజులైనా యింటి పట్టున ఉండని ఆనందరావు మిగిలిన రాత్రులన్నీ ఆనందంగానే గడుపుతున్నట్లు శాలినికి మరి తెలియదు. 'శాలినికీ శిక్ష విధించాల్సిందే' అని అనుకునే ఆనందరావు పని లేక పోయినా పరాయి ఊరుపోయి వస్తూ వుంటాడు...లేదా, క్లబ్బులో కాలక్షేపం చేస్తూ ఉంటాడు.

ఆనందరావు అందుబాటులో లేని సమయం కంటిని నిద్ర కనికరించని కాళరాత్రి...ఒంటరి గా హంసతూలికా తల్పంపై శాలిని...మెదడును మరిగించే కోరికల మధ్య...

ఒంటరిగా చిక్కిన శాలిని... ఎదురుగా ముగ్గురు పురుషులు...అరచినా విని పించని ప్రాంతం...కాళ్ళూ...చేతులూ కట్టి వేయబడి ఉన్నాయి. ముందు జాగ్రత్తగానే నోటికి హాండ్ కర్చీఫ్! ఒకడామె చీరను లాగేశాడు. జాకెట్ హుక్స్ మరొకడి చేతిలో ఫట్ ఫట్ మన్నాయి. బ్రా టేప్ ఒకడి చేతిలో తెగి పోయింది. పెట్టీకోట్ ఫటాలున ఊడిపోయిం ది.

మిరుమిట్లు గొలిపే ఆమె సౌందర్యాన్ని కళ్ళ తో తనివితీరా ఆనందిస్తూ... ఆస్వాదిస్తూ... ఒకడు ఆమె చేతుల్ని...మరొకడు ఆమె కాళ్ళు పట్టుకున్నాడు. మూడోవాడు ఆమెను ఆక్రమిం చుకున్నాడు. ఆక్రమించుకుంటున్న అతని ముఖాన్ని పరిశీలనగా చూచింది...అతను సుధా కర్ . మరొకడు దయాకర్...మూడోవాడు సుధీర్. ముగ్గురి కసీ ఆమెను వశపరచు కొం టూంది...ఆమెను వివశురాల్ని చేస్తోంది.

శాలినికి ఒంటినిండా చెమటలు...శరీరం వేడి జారిపోయింది. ప్రక్కనున్న స్టాండ్ మీది టవల్ అందుకొంది. సుతిమెత్తగా శరీరాన్ని తుడుచుకుంటోంది.

మెల్లగా లేచి టేబిల్ లైట్ స్విచ్ ఆన్ చేసింది. మధురాను భూతిని నెమరు వేసు కోడాన్కి...హీరోయిన్ పాత్రలో తాను లీనమై పోవడాన్కి!

మరో ఎనిమిది వారాల తరువాత...ఆ వారం వారపత్రికలో సంచలనం సృష్టించిన కథానిక 'ది రేప్'ను తనివి తీరా చదువుతోం ది...

రచయిత్రి ఒక స్త్రీ అయివుండి...ఓ స్త్రీ పాత్రధారిణిని ఒంటరిగా చేసి ఎలా...ఎంత భయంకరంగా...రేప్ చేయ బడిందీ...చిత్రీక రించింది... 'ది రేప్'.

ఒక ఆడది ఒంటరిగా చిక్కితే...ఎంత ఒడుపుగా వశపరచుకోవచ్చో విశదీకరించింది... 'ది రేప్'

ఒక ఆడదానిని ఎంత తీయగా బాధించి... తీపి గురుతులందించ వచ్చో విపులీ కరించింది ... 'ది రేప్'

'వెన్ రేప్ ఈజ్ యినె విటబుల్...లే డౌన్ ఎండ్ ఎంజాయ్' అనే నూతన సూక్తికి నాందీ ప్రస్తావన పలికించింది...'ది రేప్'.

ఒక ఆడదానికి ఆడదే శత్రువని...పాఠకు లలో నిద్రాణమైన నిజాన్ని నిద్ర లేపింది కూడా ... 'ది రేప్'

అటువంటి సంచలన కథానికను తనివితీరా చదువుతూ తన్మయత్వం చెందు తుంది శాలిని...

రచయిత్రి 'అనామిక'గా తను సృష్టించిందే అయినప్పటికీ ... అక్షరాలలో...అచ్చులో... ఆనందిస్తూ!!